quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 209 | సోమవారం, ఏప్రిల్ 22 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

# సీఎం పదవికి అర్హుడు

### : రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

**భువనగిరి(క్విక్ టుడే) :** ప్రపంచం తలకిందులైనా రుణమాఫీని ఆపమని, ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్?రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. భువనగిరి కాంగ్రెస్?ఎంపీ అభ్యర్థి చామల కిరణ్?కుమార్?రెడ్డి నామినేషన్ సందర్భంగా కార్నర్?మీటింగ్?లో పాల్గొని ప్రసంగించారు రేవంత్. మూడు లక్షల మెజారిటీతో చామలను గెలిపించి ఢిలీకి పంపాలని కోరారు.భువనగిరి కోట, కాంగ్రెస్ కంచుకోట అని ఎన్నోసార్లు ఇక్కడి ప్రజలు నిరూపించారన్నారని రేవంత్ చెప్పారు. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మార్చనున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్ర సర్కార్?, కేసీఆర్ గత పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నాడు ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రగతి భవన్‌లోకి ఎవరికీ ప్రవేశం ఉండేది కాదని గుర్తు చేసిన రేవంత్‌రెడ్డి.. తాను సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడే ప్రగతి భవన్ కంచెలు కూలాయన్నారు.ఎన్నో రైతు ఉద్యమాలు చేసిన కమ్యూనిస్టులకు కేసీఆర్, ఏనాడూ గౌరవించలేదని రేవంత్ మండిపడ్డారు. కానీ, ఈ దఫా ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని దించేందుకు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిసి వచ్చారని వ్యాఖ్యానించారు. పదేళ్లు మోడీతో కేసీఆర్ కుమ్మక్కయ్యారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ దెబ్బకు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ కుప్పకూలాయని ఆరోపించారు.

**కోమటిరెడ్డి సీం పదవికి అర్హుడు**

భువనగిరి ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనతోపాటు



కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి అర్హుడని వ్యాఖ్యానించారు రేవంత్. ఉద్యమ సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేశారని.. కోమటిరెడ్డి నిజమైన పోరాట యోధుడని రేవంత్ ప్రశంసించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ దొంగ దీక్ష చేశారన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు.

## తెలంగాణలో నాలుగు రోజులు

# వానలు



**హైదరాబాద్(క్విక్ టుడే) :** తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది.సోమవారం నుంచి మంగళవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డిలో వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## హైదరాబాదీలకు శుభవార్త..

# తీరనున్న నీటి కష్టాలు..!

**హైదరాబాద్ (క్విక్ టుడే) :** తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. మరోవైపు భూగర్భ జలాలు అడుగట్టుతున్నాయి. అటు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీరు రోజు రోజుకి తగ్గిపోతోంది. దీంతో చాలా చోట్ల నీటి కొరత ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. శివారు ప్రాంతాల్లోనే కాదు.. సిటీలో కూడా నీటి సమస్యలు ఉన్నాయి. చాలా మంది నీరు లేకు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో ట్యాంకర్ల ధరలు భారీగా పెరిగి పోయాయి. ఒక్కప్పుడు ట్యాంకర్ కు రూ.500 తీసుకునే వారు ఇప్పుడు రూ. 1000 నుంచి రూ.1400 వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.మరోవైపు హైదరాబాద్ జలమండలి కూడా నీటి కొరత రాకుండా చర్యలు తీసుకొంటోంది. హైదరాబాద్ కు నాగార్జున సాగర్ నుంచి రోజుకు 270 మిలియన్ గ్యాలన్స్ ఫర్ డే సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని మొదటగా.. అక్కంపల్లి రిజర్వాయర్ కు తరలిస్తారు.. అక్కడి నుంచి కొదండాపూర్ నీటి శుద్ధి కేంద్రానికి తరలిస్తారు. అక్కడి నుంచి సిటీకి వాటరు వస్తాయి. నాగార్జునసాగర్ నీటి మట్టం తగ్గడంతో అధికారులు నీరు ఉన్న చోట పంపింగ్ చేయాలని నిర్ణయించారు. పుట్టంగండి వద్ద పంపింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.హైదరాబాద్ అటు ఎల్లంపల్లి నుంచి కూడా నీరు వస్తోంది. అంతేకాకుండా మంజీరా, సింగూరు, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి కూడా హైదరాబాద్ కు నీరు



వస్తోంది. అంత కలిపి రోజుకు 500 మిలియన్ గ్యాలన్స్ ఫర్ డే సరఫరా అవుతోంది. ఇందులో నాగార్జునసాగర్ నుంచి అధిక మొత్తంలో సిటీకి నీరు సరఫరా అవుతోంది. అటు ఎల్లంపల్లిలో కూడా నీటి నిల్వ తగ్గుతోంది. దీంతో మే 15 నుంచి అత్యవసర పంపింగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి హైదరాబాద్ అవసరానికి నీరు సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు రిజర్వాయర్లలో నీరు ఉందని అక్కడి నుంచి నీటి సరఫరా పెంచుతామని అధికారులు చెబుతున్నారు. జూన్‌ఆఖరు నాటికి హైదరాబాద్ కు నీటి సమస్య రాకపోవచ్చని అంచనా వేస్తున్నారు. జూన్ లో వర్షాలు కురిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు.

## ఏపీలో నాకే

# బిల్లులు రావాలి..

### కష్టాల్లో ఉన్నా: పొంగులేటి



**హైదరాబాద్ (క్విక్ టుడే) :** ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెరవెనక సంబంధాలు నడుస్తుంటాయి. గత ఎన్నికల్లో వైసీపీ గెలుపొందడానికి కేసీఆర్ డబ్బులు పంపించాడంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు డబ్బులు సెటిల్ చేశారంటూ భారత రాష్ట్ర సమితి నేతలు ప్రత్యారోపణలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికల్లో డబ్బును ప్రభావితం చేసే అంశాలు అనేకం ఉంటాయి. తాజాగా దీనిపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఛానెల్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగన్ తో ఎక్కువ సాన్నిహిత్యం ఉండటంవల్ల వైసీపీ గెలుపు కోసం అభ్యర్థులకు డబ్బులు పంపిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని జర్నలిస్టు అడిగారు. వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్.. ఏ పార్టీకి తాను డబ్బులు ఇవ్వడంలేదన్నారు. తనవద్ద డబ్బుల్లేవని, తానే కష్టాల్లో ఉన్నానని చెప్పారు. ఏపీ నుంచి తనకు చాలా బిల్లులు రావాల్సి ఉందన్నారు. తాను కష్టాల్లో ఉంటే డబ్బులు ఎలా ఇస్తానని ప్రశ్నించారు.

## కేరళలో బర్డ్ ఫ్లూ కలకలం..




**కేరళ (క్విక్ టుడే) :** కేరళ రాష్ట్రం అలప్పుజా జిల్లాలోని రెండు గ్రామాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతో తమిళనాడులోని కోయింబత్తూరు జిల్లా పరిపాలనా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లావ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించింది. కేరళ సరిహద్దుల్లోని 12 చెక్‌పోస్టుల దగ్గర నిఘాను కట్టుదిట్టం చేసింది. కేరళలోని అలప్పుజా జిల్లాతో తమిళనాడులోని కోయింబత్తూరు జిల్లా సరిహద్దు కలిగి ఉండటంతో అధికారులు ఈ జాగ్రత్తలు తీసుకున్నారు.అయితే కేరళ నుంచి బర్డ్ ఫ్లూ జిల్లాలోకి ప్రవేశించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని, ఇందులో జిల్లా ప్రజలు అంతగా భయపడాల్సింది ఏమీ లేదని కోయింబత్తూరు పరిపాలనా యంత్రాంగం ప్రకటించింది. కేరళ ప్రభుత్వం అలప్పుజాలోని బాతుల్లో హెచ్1ఎన్1 రకం బర్డ్ ఫ్లూను గుర్తించింది. ఆ బాతుల బ్లడ్ శాంపిల్స్‌ను పరీక్షల కోసం భోపాల్‌లోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్'కు పంపింది.

## నా భర్తను జైల్లోనే చంపాలనుకుంటున్నారు

### : బీజేపీ పై కేజ్రీవాల్ భార్య సునీత సంచలన వాఖ్యలు



**ఢిల్లీ (క్విక్ టుడే) :** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తన భర్తను తీహార్ జైలులో అంతమొందించేందుకు కాషాయ పాలకులు కుట్ర పన్నారని ఆమె ఆదివారం సంచలన వ్యాక్యలు చేశారు. ఆప్ చీఫ్ తీసుకునే భోజనాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పసిగట్టేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారని ఢిల్లీ సీఎం కదలికలను అధికారులు పసిగడుతున్నారని ఆమె ఆరోపించారు.కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పర్యవేక్షిస్తున్నారని, ఇది సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. మధుమేహంతో బాధపడుతూ 12 ఏండ్ల నుంచి రోజూ ఇన్సులిన్ తీసుకుంటున్న కేజ్రీవాల్‌కు జైల్‌లో ఇన్సులిన్‌ను నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సీఎంను చంపేయాలని వారు కోరుకుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాంచీలో జరిగిన విపక్ష ఇండియా కూటమి మెగా ర్యాలీని ఉద్దేశించి సునీతా కేజ్రీవాల్ మాట్లాడారు.

## మీడియా సర్టిఫికెట్ ముందస్తు

# అనుమతి తప్పనిసరి

### రాజకీయ ప్రకటనల ప్రచారం కోసం అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చందన దీప్తి ఆదేశం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21. (క్విక్ టుడే ) :** లోకసభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రచారం కోసం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి) ముందస్తు అనుమతిని తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం ఆమె ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియా వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్ ఇన్స్టాగ్రామ్ తో పాటు, ఎలక్ట్రానిక్ మీడియా ,స్థానిక కేబుల్ ఛానల్లు, ఎఫ్ఎం రేడియో, ఇతర ఆన్లైన్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్ లు,వీడియో మెసేజ్ లు, సినిమా థియేటర్లలో అడ్వర్టైజ్మెంట్లకు, అలాగే కరపత్రాల ముద్రణకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ముందస్తు అనుమతిని తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రసారం కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు



24 గంటలు ముందు ఎం సి ఎం సి కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచార కరపత్రాలలో తప్పనిసరిగా ప్రచురణకర్త పేరు ,చిరునామా ,ప్రింటర్ పేరు ఉండాలని, ఈ కరపత్రాలు ఎవరికి వ్యతిరేకంగా ఉండకూడదని, అంతేకాక ఏదైనా కులం, మతానికి అనుకూలంగా కానీ, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలు లేకుండా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 127 %ా% నియమ నిబంధనలను పాటిస్తూ ప్రచురించాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి కరపత్రాలను ముద్రించినట్లయితే సంబంధిత ప్రచురణకర్తను ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

## 24న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

# కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్

### నల్లగొండలో భారీ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయండి - కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21. (క్విక్ టుడే ) :**

కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఈనెల 24న పట్టణంలో నిర్వహించే భారీ ర్యాలీ బహిరంగ సభకు ప్రతి కార్యకర్త వీర సైనికుల్ల తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి కోరారు.

ఈనెల 24న జరిగే నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కృషి చేయాలని కోరారు. మనం అధికారంలో లేనప్పుడే శాసనసభ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి 54 వేల మెజార్టీ సాధించారని, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ది కాబట్టి రెట్టింపు స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడి 1 లక్ష మెజార్టీ ఓట్లు నల్లగొండ నియోజకవర్గం లోని చూపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బిర్లా ఐలయ్య యాదవ్. వేముల వీరేశం, మందుల శ్యా మెల్, బాలు నాయక్ నల్ల మాద పద్మావతి రెడ్డి హాజరుకానున్నట్టు వెల్లడించారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల కంటే రెట్టింపు స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడి పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు బూతు కన్వీనర్లు ప్రతి కార్యకర్త కష్టపడి ప్రతి బూతు నుండి 50 ఓట్లు అధికంగా సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో

మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనిమద్ది సుమన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## హనుమాన్ జయంతి ఉత్సవాలు

# శాంతియుతంగా జరుపుకోవాలి

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతి నిధి. ఏప్రిల్ 21. (క్విక్ టుడే ) :** ఈ నెల 23 న హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర లో ప్రజలకు ఎలాంటి ట్రాపిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా,సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు.శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని మత సామరస్యంతో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు,తప్పుడు ప్రచారాలను పోస్టు చేస్తూ వివాదాలకు దారి తీసే విధంగా పోస్టు చేస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అలాంటి తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహులు బాధ్యతగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ పోలీసు వారి సూచనలూ పాటిస్తూ సహకరించగలరని అన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# క్రీడలతో దేహదారుఢ్యం, మానసికోల్లాసం

### ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండారు ప్రసాద్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 21. (క్విక్ టుడే ) :** క్రీడలు దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండారు ప్రసాద్ అన్నారు .10 వ రాష్ట్ర స్థాయి సీనియర్ ఇంటర్ డిస్టిక్ ఫుట్బాల్ సెలక్షన్స్ ఆదివారం స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గురువులను విద్య తోపాటు క్రీడాల పట్ల మక్కువ పెంచుకునేలా కృషి చేసి ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగాలలో సైతం క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ సెలక్షన్స్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో నుండి ఉమ్మడి జిల్లా నుండి 22 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్టు వెల్లడించారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈనెల 27,28, 29, 30, తేదీలలో కరీంనగర్లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఫోటోలు పాల్గొన్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాల్ అసోసియేషన్ చైర్మన్ గంటల అనంతరెడ్డి వైస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని
# ఇంటింటికి ప్రచారం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 21. (క్విక్ టుడే) :**
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజా గొంతుక కామ్రేడ్ ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం కట్టంగూరు మండలం బొల్లెపల్లి ,పెరందేవ్ గూడెం లో భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బొల్లెపల్లి ,పెరందేవి గూడెం గ్రామాలకు రోడ్డు లేకపోవడం విచారకరమని అన్నారు. సిపిఎం ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కట్టంగూరు నుండి వేసిన రోడ్డు మాత్రమేనని అది నేడు గుంటలు మయంగా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కట్టంగూరు, తాటికల్ సూరారం రోడ్ల మధ్యలో ఉన్న బొల్లెపల్లి గ్రామానికి తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. వేసవికాలం నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమాన్ని మరిచి పోయారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్ ని ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేయాలన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు



అకౌంట్ లో వేస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. రైతాంగానికి తీవ్ర నష్టం చేసే విధంగా తెచ్చిన వ్యవసాయ చట్టాలపై మరో స్వతంత్ర పోరాటం ద్వారా వాటిని రద్దు పరచడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పార్లమెంటులో ప్రస్తావించే నాయకుడు జహంగీర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, అద్దంకి నరసింహ కట్ట బక్కయ్య లింగయ్య యాదయ్య సురేష్, వెంకటమ్మా, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర సభను జయప్రదం చేయండి

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్, క్విక్ టుడే న్యూస్ :** సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ భవనంలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు. అనంతరం తూంకుంటలో జరిగే జన జాతర సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. కావున మేడ్చల్ నియోజక వర్గంలోని మేయర్లు, కార్పొరేటర్లు, చైర్మన్లు, కౌన్సిలర్లు, బ్లాక్ అధ్యక్షులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ, మహిళా విభాగం, యూత్, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న మధ్యాహ్నం 2 గంటలకు తూంకుంట కు చేరుకొని విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు.

# బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ ర్యాలీని
# విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21. (క్విక్ టుడే ) :**
బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ ర్యాలీకి నాయకులు కార్యకర్తలు ప్రజలు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం రోజున పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని,భారీ ర్యాలీతో 30 వేల మంది కార్యకర్తలు నాయకులతో పెద్ద ఎత్తున నల్లగొండ నగరం మొత్తం ర్యాలీ తో రోడ్ షో నిర్వహించుకుంటూ నామినేషన్ దాఖలు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు కిరణ్ రిజీజు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున ఇట్టి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ గడ్డమీద కాశయ జెండా ఎగరవడం ఖాయం ఇది నేను అంటున్న మాట కాదు ఎవరిని కదిలించిన ఏ ఒక్క కార్యకర్తను కదిలించిన ఏ ఒక్క నల్లగొండ పార్లమెంట్ ప్రజలను అడిగిన ఇదే మాట నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఢిల్లీలో నరేంద్ర మోడీ నల్లగొండలో శానంపూడి సైదిరెడ్డి గ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని కోడై కూస్తున్నారు కావున సోమవారం జరగబోయే ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేరుపేరునా కోరుకుంటున్నానని తెలియజేశారు.



నల్లగొండ పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సన్నాహాక సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ 20 రోజులు మనకు ఎంతో ముఖ్యమైన రోజులు ప్రతి కార్యకర్త ప్రతి బూతు అధ్యక్షుడు ప్రతి నాయకుడు నేనే అభ్యర్థి, నేనే నరేంద్ర మోడీని, అని అనుకుని ప్రతి ఒక్క ఓటరుని కలిసి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కొరకు పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన చారిత్రాత్మకమైన పథకాలను నిర్ణయాలను బూతు స్థాయి లో ప్రచారం చేసి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని గెలిపించడమే లక్ష్యంగా యుద్ధం లాగ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి,పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్,పోతేపాక సాంబయ్య పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల వెంకటేశం జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి కౌన్సిలర్లు దాసరి సాయి గుర్రం వెంకటేశ్వర్లు,నల్గొండ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి నల్గొండ మండల అధ్యక్షుడు బొగరీ అనిల్ కుమార్ తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, కనగల్ మండల అధ్యక్షుడు పులకరం బిక్షం,గడ్డం మహేష్ జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రెవల్లి కాశమ్మ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు వంగూరు రాఖి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఆయకట్టను ఎడారిగా మార్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

### సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 21. (క్విక్ టుడే ) :**
నాగార్జున సాగర్ ఆయకట్టు ను ఎడారిగా మార్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కృష్ణా రెడ్డి కి మద్దతుగా సాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడ్ లో నిర్వహించిన రోడ్ షో లో జగదీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాగర్ ప్రాజెక్టు లో నీళ్లు వున్నా, కాంగ్రెస్ నాయకుల అలసత్వం, ఉదాసీనత వైఖరి వల్ల ఆయకట్టు అంతా సర్వనాశనం అయిందని అన్నారు. సాగర్ లో కొత్తగా గెలిచిన ఎమ్మెల్యే కు తల తోక తెలియదని, ఎందుకు గెలిపించారో ఎవ్వరికీ అర్థం కావడం లేదని జగదీష్ రెడ్డి అన్నారు..కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు సాగర్ ఆయకట్టు కింద చివరి భూములకు నీళ్లు అందించామని, ఒక్క ఎకరం కూడా ఎండనివ్వలేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతూ, రైతులను ఇబ్బందులు పెట్టిందని అన్నారు..ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి కృష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు భగత్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా



**నల్లగొండ.ఏప్రిల్ 21.(క్విక్ టుడే) :**
హైదరాబాద్ నగర శివారు మన్నెగూడ వేదా కన్వెన్షన్ సెంటర్ లో సుదిని దేవేందర్ రెడ్డి కుమారుడు సుదిని ఉత్తేజ్ రెడ్డి - హరిత వివాహ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ కొత్త సుఖంధర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించినా రు.



**ప్రియాంక- అఖిల్ రెడ్డిలకు ఆశీర్వాదం..**
పెద్ద అంబర్ పెట్ వి .ఆర్ .సి కన్వెన్షన్ సెంటర్ లో మైనంపటి అమరెందర్ కుమార్తె ప్రియాంక - అఖిల్ రెడ్డి ల వివాహ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గుత్తా అమిత్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# 24న బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం



### హాజరుకానున్న మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత

**పినపాక, ఏప్రిల్ 21, క్విక్ టుడే న్యూస్ :** ఈనెల 24 న హనుమాన్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నట్లు జడ్పిటిసి పోశం నరసింహారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో మహబూబాద్ పార్లమెంటరీ అభ్యర్థి మాలోత్ కవిత మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు హాజరు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామ మండల పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. మణుగూరు మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కో ఆప్షన్స్ సభ్యులు జావిద్ పాషా, కురి నాగేశ్వరరావు. గ్రామ కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందిన కూలీ కుటుంబానికి యువత చేయూత



**నల్లగొండ, ఏప్రిల్ 21. (క్విక్ టుడే) :** వడదెబ్బ తగిలి మృతి చెందిన వ్యవసాయ కూలీ కుటుంబానికి యువత చేయూతనందించారు. నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన గన్నేపాక కొండయ్య(48) కి వడ దెబ్బ తగిలి ఇటీవల మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుటుంబం రోజూ కూలీ చేస్తేనే పూట గడిచే పరిస్థితి ఉండడంతో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించి వారి ఆర్థిక దీనస్థితి చూసి మానవతా దృక్పథంతో స్పందించి గ్రామ యువకులు డాక్టర్ రామాచారి, కాశిమల్ల విజయ్ ఆధ్యర్యంలో గ్రామ ప్రజాలందరి సహాయ సహకారాలతో రూ.26000 నగదు, 25 కేజీల బియ్యాన్ని మృతుని భార్య చిట్టెమ్మ, కుమారులు లవ, కుశలకు ఆదివారం అందించారు.

# కొల్లూరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



**చెన్నూర్, ఏప్రిల్ 21. క్విక్ టుడే న్యూస్ :**
కోటపల్లి మండలం కొల్లూరు నుండి చెన్నూరు పట్టణ కేంద్రానికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని మైనింగ్ ఎస్ఆర్వోలు కిరణ్, నరేష్ లు పట్టుకుని చెన్నూరు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. గత కొద్ది రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లారీల ద్వారా ఇసుక తరలిస్తూ లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని, ఇక నుండి అలాంటి అక్రమార్కుల ఆగడాలు సాగవని వారు హెచ్చరించారు.

## సిద్దిపేట లో హెచ్ సీఏ సమ్మర్
# క్రికెట్ క్యాంపు ప్రారంభం

- నెల రోజుల పాటు క్రికెట్ క్యాంపు నిర్వహణ
- జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్
- హెచ్ సీఏ కు సిద్దిపేట క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు





**సిద్దిపేట జిల్లా :**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ప్రొ. జయ శంకర్ క్రికెట్ స్టేడియం లో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపును ప్రారంభించినట్టు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హెచ్ సీఏ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నెల రోజుల పాటు అండర్ 14, 16, 19, 23, ఓపెన్ కేటగిరిలో దాదాపు వేరు వేరు ప్రాంతల నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా 128 అప్లై చేయగా 58 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమానికి జీవం పోసిన హెచ్ సీఏ అధ్యక్షులు జగన్మోహన్ రావు, అపెక్స్ కాన్సిల్ కు సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్, క్రికెట్ క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రాజు, విజయ్, కోచ్ లు మధు, బాబు, ఫీజియో మహేష్, కిషోర్ అమిర్ జానీ, అబ్దుల్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్
# విజయం అవశ్యకం



**సిద్దిపేట జిల్లా :**

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ విజయం అత్యంత ఆవశ్యకమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అమీన్ లర్ మండలం పటేల్ గూడ

- వెంకట్రామిరెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ నిబద్దతతో పని చేయాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటేల్ గూడ లో ఎంపీపీ గృహం లో కార్యకర్తల సమావేశం
- సమావేశానికి హాజరైన ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి





గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేవానందం గృహంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రామిరెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేసి భారీ మెజార్టీ అందించాలని సూచించారు.

# స్వగ్రామానికి బుద్ధి అఖిల్

- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు
- ఐఏఎస్ సాధించడంలో తల్లిదండ్రుల సహకారం మరువలేనిది : అఖిల్



**కొండపాక :**

సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన బుద్ధి అఖిల్‌యాదవ్ సివిల్స్ ఫలితాల్లో 321వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యాడు. ఆదివారం ఆయన తన స్వగ్రామమైన కొండపాక కు ఐఏఎస్ హోదాలో మొదటి సారి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గజమాల తో సత్కరించి గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా తన చిన్ననాటి స్నేహితులు కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. పలు గ్రామాల యువజన, కుల సంఘాల ప్రతినిధులు సైతం ఆయన్ను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ కావాలని ఒక్కరోజులో 24 గంటలలో రెండు గంటలు మాత్రమే నిద్రించి కష్టపడి చదివానని, తాను ఐఏఎస్ సాధించడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం ఎనలేదని అఖిల్ గర్వంగా చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు

- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- అన్ని కేంద్రాల్లో రైతులకు సరిపడ టార్పాలిన్ కవర్లు
- క్షేత్ర స్థాయిలో అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలి
- జిల్లా కలెక్టర్ మనుచౌదరి
- వరి ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్



**సిద్దిపేట జిల్లా :**

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించి జాప్యం చేస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ మనుచౌదరి హెచ్చరించారు. యాసంగి 2023-24 పంట కాలంకు సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్ళపై ఆదివారం సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 418 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, ఇప్పటి వరకు 11,305 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2,365 రైతుల నుండి కొనుగోలు చేశామని తెలిపారు. అన్ని కేంద్రాలలో సరిపడు టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అకాల భారీ వర్షాల దృష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల టార్పాలిన్ కవర్ లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. ఎటువంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని, మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. వంద శాతం ట్యాబు ఎంట్రీ పూర్తీ చేయాలనీ డీఆర్డీవో జయదేవ్, డీసీఓ తనూజ , మెప్మా పీడీ హనుమంత రెడ్డి లను ఆదేశించారు.

క్షేత్ర స్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళను పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖా అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని ఆదేశించారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు అధైర్య పడవద్దని, ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో సివిల్ సప్లై డీఎం హరీష్, డీసీఎస్ఓ తనూజ, డీఆర్డీవో జయదేవ్, మెప్మా పీడీ హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభా యాత్రను
# విజయవంతం చేయాలి




- ఈ నెల 23న సిద్దిపేటలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- వీహెచ్ పీ నేత గ్యాదరి రాజారాం
- సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం

**సిద్దిపేట జిల్లా :**

హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్రను విజయ వంతం చేయాలని వీహెచ్ పీ నేత గ్యాదరి రాజారాం కోరారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతిని ఈ 23న మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి రంగదాంపల్లి హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై సిద్దిపేట పురవీధుల గుండా రూరల్ పోలీస్ స్టేషన్ దాసాంజనేయ దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి హైందవ సోదరుడు కాషాయ జెండా చేతిలో పట్టి హనుమంతుని అండతో వేల సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సంఘటిత శక్తి ఈ దేశానికి ధర్మానికి పునాది వలె ఉంటుందని, అందుకు హైందవ సోదరులు కూడా బైక్ ర్యాలీ శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ బైరి మురళి, ధర్మ ప్రసాద్ ప్రముఖ్ పొదిల శ్రీనివాస్, సిద్దిపేట నగర కార్యదర్శి బోనాల శ్రీనివాస్, మట మందిర్ ప్రముఖ్ బచ్చు నాగేందర్, భజరంగ్ దళ్ సిద్దిపేట జిల్లా గోరక్ష ప్రముఖ్ కొరిమి అనిల్, పాల్గొన్నారు.

# రోడ్డుపై వరి కుప్ప.. ప్రమాదంలో ఒకరి మృతి

- ప్రమాదానికి కారణమైన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు
- సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను



**చింతచిన్నకుంట:**

రోడ్డుపై ఆరబెట్టిన వడ్ల కుప్పతో ప్రమాదానికి గురై ఒకరు మృతి చెందిన ఘటన తోర్నాల గ్రామ శివారు చింతచిన్నకుంట వద్ద చోటు చేసుకుంది. సిద్దిపేట రూరల్. సీఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం... దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన దుబాసి భాను (24) తిమ్మాపూర్ గ్రామంలో చెల్లెలు రిసెప్షన్ కు హాజరు కావడానికి ద్విచక్ర వాహనం పై వెళు తున్నాడు. తోర్నాల గ్రామ శివారుల చింతచిన్నకుంట వద్ద వాసూరి యాదయ్య, వాసూరి తిరుపతి రోడ్డుపై వడ్ల కుప్పలు పోసి నల్ల కవర్ కప్పి చుట్టూ బండరాళ్లు పెట్టారు. వడ్ల కుప్పను దుబాసి భాను ఢీకొని రాళ్లపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పై ఇద్దరు వ్యక్తులు ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకుండా



నిర్లక్ష్యంగా రోడ్డుపై వడ్ల కుప్పలు పోయడం వల్ల ప్రమాదం జరిగి తన సోదరుడు మరిణించాడని మృతుడి అన్న దుబాసి ప్రశాంత్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు వాసూరి యాదయ్య, వాసూరి తిరుపతి పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం సీఐ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యాన్ని ఎవరూ పోయవద్దని, నిర్లక్ష్యంగా రోడ్లపై వడ్లు పోసి రోడ్డు ప్రమాదాలకుకారణమవుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విహావ వేడుకల్లో పాల్గొన్న విగ్రహం శ్రీనివాస్ గౌడ్



**శంకరం పేట్ : ఏప్రిల్ 21 :**
శనివారం రోజు పటాన్ చెరువు లోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కంటి జగదీశ్వర్ రెడ్డి కుమారుడు సాయి చరణ్ రెడ్డి వివాహానికి విగ్రహం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బీహార్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విగ్రహం శ్రీనివాస్ గౌడ్,ఆగిరి అయ్యి నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూకల్ మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సురేష్ గౌడ్,ఎక్స్ సర్పంచ్ బెస్త గంగారం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరిన ఎంపీటీసీ



**వర్ధన్నపేట ప్రతినిధి : ఏప్రిల్ 21,** వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం, పెంబర్తి గ్రామ బిఆర్ఎస్ ఎంపిటిసి కొయ్యడ దీపిక - సందీప్ మరియు మాజీ వార్డు సభ్యులు బలగం రవీందర్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరడం జరిగింది వీరికి బీజేపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మరావు, శ్రీధర్,పార్లమెంటు కన్వీనర్ కుమారస్వామి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,కార్పొరేటర్ గురు మూర్తి శివ కుమార్,పాక్స్ చైర్మన్ జక్కు రమేష్,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఏకాంతం గౌడ్,నాయకులు బన్న ప్రబాకర్ కొయ్యడ రాజు తదితరులు పాల్గోన్నారు..

# మారుమూల ప్రాంతమైన సోమిని వరకు బస్సు సౌకర్యం ప్రారంభం

**కాగజ్ నగర్ నుండి సోమిని వరకు బస్సు సేవలు ఆర్, టీ, సి**



**బెజ్జూర్:ఏప్రిల్ 21, :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం లోని మారుమూల ప్రాంతమైన మహారాష్ట్ర సరిహద్దు లో ఉన్న సోమిని గ్రామానికి ఆసిఫాబాద్ డిపో నుండిబయలుదేరి కాగజనగర్ నుండి పెంచికల్పేట్ మీదుగా బెజ్జూర్ సోమినిగ్రామానికి ఉదయం 11-00గంటలకు, మరియు సాయంత్రం 5-00గంటలకు సమయపాలనరెండు ట్రిప్పులు కొనసాగుతాయనీ, సుస్మీర్, సోమిని మొగవెల్లి., నాగేపల్లి, గేర్రెగూడ గ్రామాల మీదుగా ప్రారంభమైనాయని, బస్సు సేవలు సద్వినియోగం చేసుకోవాలని డ్రైవర్, కండక్టర్ తెలిపారు..

# బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు



**కాజీపేట: ఏప్రిల్ 21,** ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామ ప్రజలు మరియు గ్రామ యువకులు గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ఈరోజు వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అయిన ఆరూరి రమేష్ మరియు హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ సమక్షంలో సుమారు వందమందికి పైగా ఈరోజు బిజెపి పార్టీలోకి జాయిన్ అవడం జరిగింది అనంతరం మహిళలు యువకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామని కొంఘంటి సందీప్ అన్నారుఆరూరి రమేష్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల , గ్రామ బీజేపీ నాయకులు మోరే రాజేందర్, సంగేకారి యువరాజు,అరెల్లి ప్రశాంత్, పకిడే నవీన్, బ్రహ్మం రుద్రోజు గుండెకారి శివ, వనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పార్టీలో చేరిన ఎంపీటీసీ

**వర్ధన్నపేట ప్రతినిధి :- ఏప్రిల్ 21** వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం, పెంబర్తి గ్రామ బిఆర్ఎస్ ఎంపిటిసి కొయ్యడ దీపిక - సందీప్ మరియు మాజీ వార్డు సభ్యులు బలగం రవీందర్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరడం జరిగింది వీరికి బీజేపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మరావు, శ్రీధర్,పార్లమెంటు కన్వీనర్ కుమారస్వామి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,కార్పొరేటర్ గురు మూర్తి శివ కుమార్,పాక్స్ చైర్మన్ జక్కు రమేష్,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఏకాంతం గౌడ్,నాయకులు బన్న ప్రబాకర్ కొయ్యడ రాజు తదితరులు పాల్గోన్నారు..

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సర్వ సభ్యసమావేశం

**సంఘం సభ్యులకు నివేదిక చదివి వినిపించిన కార్యదర్శి ఎం. శివ ప్రసాద్**



**కాగజ్ నగర్ :ఏప్రిల్ 21,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ పట్టణంలో విశ్రాంత ఉద్యో గుల సంఘ భవనంలో సర్వసభ్య సమావేశం జరిగినది,సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి శ్రీ ఎం శివప్రసాద్ నివేదికను చదివి వినిపించినారు,మరియు సంఘం తరఫున చేసిన సంక్షేమ కార్యక్రమాలు,ఇతర కార్యక్రమాలను, జమఖర్చుల వివరములు వివరించారుసభ్యులందరు కార్యదర్శులు,నివేదికపై, సభ్యులు ఆమోదం తెలిపినారు .అట్లాగే సభ్యత నమోదు గురించి సంఘ భవనం పై అంతస్తు నిర్మించడానికి సభ్యులందరూ, సహకరించాలని కోరగా వారు సహకరించుటకు, అంగీకరించినారు. అట్లాగే ఈ హెచ్ ఎస్ నగదు రహిత,వైద్య సేవలు అందించాలని, విశ్రాంత ఉద్యోగులకు, రావలసినటువంటి నాలుగు డీఏలను వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని, మరియు ముఖ్యంగా ఈ మధ్యకాలంలో రిటైర్మెంట్ అయినటువంటి ఉద్యోగుల చెల్లింపులను, వెంటనే చెల్లించాలని తీర్మానము చేయనైనది .ఇట్టి సమావేశంలో సభ్యులు వారి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ఇట్టి సర్వసభ సమావేశానికి ఎం జయదేవ్అధ్యక్షత వహించగా జిల్లా బాధ్యులు, మురళీధర్ రావుమాజీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ టీ. నర్సింగరావు గారు ఇతర సభ్యులు హాజరైనారు...

# ఘనంగా హైదరాబాద్ జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్

**కమిటీ సభ్యులు బోయిని ఎల్లేష్ జన్మదిన వేడుకలు**



**ఎల్బీనగర్ : ఏప్రిల్ 20,**
:హైదరాబాద్ జిల్లా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని ఎల్లేష్ మాదిగ జన్మదిన సందర్భంగా సింగరేణి కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సింగరేణి కాలనీ లో కేక్ కట్ చేసి శాలువాలు కప్పి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. పలు సంఘాల నాయకులు హాజరై జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ గత 15సంవత్సరాలనుండి మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్య లపై నిరంతరం పోరాటం చేయడం జరిగింది. దళిత హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.ఎస్సి, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం అదే విధంగా దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా నేనున్నానంటూ ముందుంటున్నడని దళిత సామజిక వర్గం ముద్దు బిడ్డ ఎల్లేష్ మధిగ ఇలాంటి వేడుకలు నిండునూరేళ్లపాటు జరుపుకోవాలని, దళిత సామజిక వర్గానికి మరిన్ని సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగిళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శి గుద్దేటి శ్రీను, ఉపాధ్యక్షులు జలగం సుమన్, ఎం ఐ ఎం సీనియర్ నాయకులు యడవల్లి నరసింహ,ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు సుకుసాల సంపత్ మాదిగ, హైదరాబాద్ జిల్లా మాదిగ యువసేన అధ్యక్షులు రామస్వామి మాదిగ, రాజేష్, సురేష్, మహేష్ అరుణ్ కుమార్, లోకేష్,తదితరులు హాజరయ్యారు.

# ఆర్థిక సహాయం అందించిన గుమ్మ తనూజా రాణి



**సాలూరు,ఏప్రిల్ 21,**
అనారోగ్యం తో హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ కి చెందిన పి. మేరి, డి.స్వప్న అనారోగ్య కారణాల తో విశాఖ పట్టణం కింగ్ జార్జ్, కేజిహెచ్ లలో చికిత్స పొందుతున్న మహిళలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తదుపరి మోక్షజ్ఞ అనే 3 ఏళ్ల జన్యు పరమైన కిడ్నీ వ్యాధి తో బాధ పడుతున్న బాబు కు సహాయం గా ఉంటామని భరోసా ఇచ్చారు అరుకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గుమ్మ తనూజా రాణి,వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి ఎం.ఏ లతీఫ్ కు ఘనంగా సన్మా నించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సిర్పూర్(టి ):ఏప్రిల్ 21,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రానికి ఆదిలాబాద్ పార్ల మెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పార్ల మెంట్ అభ్యర్థి ఆత్రం,సుగుణ గెలుపు లక్ష్యంగా ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచా ర్జ్ మొహమ్మద్ అబ్దుల్ లతీ ఫ్ పాల్గొన్న సందర్భంగా వా రికి కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రెటరీ,అబ్దుల్ షకీల్, కాంగ్రెస్ పార్టీ నా యకులు, అబ్దుల్ అఖిల్, సలీం,ఎస్ఎంసి చైర్మన్ ఇఫ త్ హుస్సేన్,విక లాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు,ఇప్ప రవిశంకర్ లతో కలిసి ఎం.ఏ లతీఫ్ కు ఘనంగా సన్మానించి,సత్కరించారు.అనంతరం ఆదిలాబాద్ పా ర్లమెంటరీ ఎన్నికల ఇన్చార్జి మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ! ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్య ర్థి ఆత్రం సుగుణ గెలుపు ల క్ష్యంగా ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలో ప్రచార కార్యక్ర మాలు నిర్వహించుకుంటు, సిర్పూర్(టి) చేరుకున్నామని ఎన్నికల నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కో వాలని, ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు బూత్ లలో పాల్గొనేటట్టు చూడాలని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి, ఎంపీ అభ్యర్థి అయిన ఆత్రం, సుగుణను ఎం పి గా గెలిపించాలనికోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్ నా యకులు అఖిల్,సలీం, ఇఫ్ఫత్ హుస్సేన్,ఇప్ప రవి శంకర్,ఇద్రిస్ తదితరులు పాల్గొన్నారు..

# సంబరాలు జరుపుకున్న కాగజ్‌నగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు





**కాగజ్ నగర్: ఏప్రిల్ 21,**
పట్టణంలోని చింతగూడ చౌరస్తా వద్ద రూ.53కోట్లు అంచనాతో మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయం తెలుసుకొని శనివారం రాత్రి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రాం జయంతి నాడు హామీ ఇచ్చిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు 15రోజుల్లోనే ఈ బ్రిడ్జిను రైల్వే మంత్రిత్వ శాఖతో మాట్లాడి మంజూరు చేయించారని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభం అవుతాయి అని తెలిపారు.ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి కాగజ్ నగర్ పట్టణ ప్రజల చిరకాల వాంఛ అని,కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్,చింతగూడ నుండి కాగజ్ నగర్ రూరల్ మండలంలోని భట్టుపల్లి, ఈజ్ గాం తదితర ప్రాంతాలు ఈ బ్రిడ్జి ద్వారా అనుసంధానం అవుతాయి అని,కాగజ్ నగర్ పట్టణంలోని ప్రధాన మార్కెట్ రద్దీని కూడా తగ్గించవచ్చని తెలిపారు.బ్రిడ్జి మంజూరు చేసిన ప్రధాన మంత్రి శ్నరేంద్ర మోదీ,రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి మరియు సహకరించిన రైల్వే అధికారులందరికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, ఈర్ల విశ్వేశ్వర రావు, జాడి దీపక్, అరుణ్ లోయ,సంతోష్ ఠాకూర్, శివా ఆర్మీ, సుమిత్ గుప్తా, ఆకుల నాగేందర్, ఆనంద్ పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపు కోసం సహకరిస్తామన్న సందెల విజయ్ కుమార్



**కాజీపేట్: ఏప్రిల్ 21,**టేకులగూడెం లో జంగా రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో తన ఫామ్ హౌస్ లో వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మరియు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి కావ్య శాలువా కప్పి తన గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి రాజు, రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, గంగుల రాజిరెడ్డి , అశోక్ , సురేందర్,విక్రాంత్ చింటూ, వంశి, శాంతక్క మరియు పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంటెస్ట్ కార్పొరేటర్లు డివిజన్ ప్రెసిడెంట్లు మహిళ నాయకురాలు కార్యకర్తలు కలవడం జరిగింది ఇట్లు మీ సందెల విజయ్ కుమార్ 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ %+ఔవీజ% కాజిపేట్...

# నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా బీ - ఫారం అందుకున్న గుమ్మిడి సంధ్యారాణి



**మన్యం పార్వతీపురం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 21,**
బిజెపి, టిడిపి,జనసేన కూటమి బలపరిచిన సాలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి మాజీ ముఖ్యమంత్రి,అపర చాణక్యుడు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదు గా అందుకున్నారు.2024 ఏన్నికల మహా పోరు లో టిడిపి చరిత్ర సృష్టించడం ఘన విజయం సాధించి 2024 లో ప్రభుత్వం ఏర్పాటు జరగనుంది అని,కొద్ది రోజుల లో రాష్ట్రం లో సుపరిపాలన రానుందని జోస్యం చెప్పారు.నియోజక వర్గం లో టిడిపి గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు